RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 22 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 176 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

12 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి!



- దేశ ఆలోచనా విధానంలో మార్పుతోనే అభివృద్ధి సాధ్యం: ప్రధాని మోదీ
- ఐఐటీ ఖరగ్‌పుర్ వజ్రోత్సవాల్లో ప్రసంగం..
- అంతరిక్ష, సెమీకండక్టర్ రంగాల్లో పురోగతిపై ప్రస్తావన
- పేదరికంపై ఆలోచనా విధానంలో మార్పు



కశ్మీర్ లోయలో ఉగ్రవాదులే లేరు!

- ఆర్టికల్ 370 రద్దుతో వేర్పాటువాదానికి ముగింపు
- పుల్వామా ఎన్‌కౌంటర్‌లో చివరి క్రియాశీల కశ్మీరీ ఉగ్రవాది హతం
- అరుణాచల్ పోలీసులకు ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్ ప్రదానం చేసిన కేంద్ర హోంమంత్రి



ఒక్కో కుటుంబంలో ఒకరికే బీమా

- ఇందిరమ్మ కుటుంబ బీమా అందరికీ కాదు!
- ఒక్కో కుటుంబంలో ఒకరికే రూ.5 లక్షల జీవిత బీమా
- ఇంటి యజమాని లేదా సంపాదించే వ్యక్తికే అవకాశం
- ఇందిరమ్మ కుటుంబ బీమా మార్గదర్శకాలు విడుదల
- 18-59 ఏళ్ల వారికే ఇందిరమ్మ జీవిత బీమా

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకానికి మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ పథకం కింద అర్హులైన కుటుంబాల్లో ఒక్కరికి మాత్రమే జీవిత బీమా కల్పించనున్నారు. బీమా పొందిన వ్యక్తి మరణిస్తే వారి - మిగతా3లో

వరదలకు చెక్.. వ్యర్థాలతో విద్యుత్!

- రూ.20 వేల కోట్లతో పట్టణాల అభివృద్ధి!
- వాతావరణ మార్పులను తట్టుకునేలా నగరాల తీర్చిదిద్దకం
- పర్యావరణ పరిరక్షణ, వరద ముప్పు నివారణకు ప్రాధాన్యం
- విశ్వనగరాల దిశగా తెలంగాణ పట్టణాలు
- వరంగల్, హనుమకొండపై ప్రత్యేక దృష్టి



హైదరాబాద్

రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.20 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వాతావరణ మార్పులను తట్టుకునేలా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా పట్టణాలను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పురపాలక శాఖ రూపొందించిన ప్రతిపాదనలపై శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు పురపాలక శాఖ రూ.20 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడుల బ్యాంకు, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకుతో పాటు దేశీయ ఆర్థిక సంస్థల సహకారంతో ప్రాజెక్టులను చేపట్టాలని యోచిస్తోంది. వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు, - మిగతా3లో

డ్రగ్స్ రహిత భారత్.. 2029 లక్ష్యం!

- హైదరాబాద్‌లోనూ డ్రగ్స్ చలామణి ఆందోళనకరం
- 2029 నాటికి దేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలి!
- డ్రగ్స్‌కు బానిసలైన యువత మత్తులో తాము ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితికి చేరుకుంటున్నారు
- యువతను మాదకద్రవ్యాల బారి నుంచి కాపాడుకోవాలి



100 రోజులైనా ముగియని పార్లమెంట్ సమావేశాలు!

- డీలిమిటేషన్ బిల్లు కోసమే జాప్యం.. మోదీ సర్కారుపై కాంగ్రెస్ విమర్శలు
- మూడింట రెండొంతుల మెజారిటీ కోసం ప్రయత్నాలు: జైరాం రమేశ్ ఆరోపణ
- ప్రస్తుత లోక్‌సభ స్థానాలతోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్



తెలంగాణకు నమో భారత్ ర్యాపిడ్ రైలు!

- సికింద్రాబాద్ టు కరీంనగర్.. మూడున్నర గంటల్లోనే ప్రయాణం?
- పెద్దపల్లి, కాజీపేట మీదుగా కొత్త రైలు ప్రతిపాదన
- అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రయాణికులకు ఊరట
- నమో భారత్ లేదా మెమూ సర్వీసు కోసం ప్రయాణికుల డిమాండ్



హైదరాబాద్

తెలంగాణలో రైల్వే ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కొత్త రైలు సర్వీసు ప్రతిపాదన తెరపైకి వచ్చింది. సికింద్రాబాద్ నుంచి పెద్దపల్లి, కాజీపేట మీదుగా కరీంనగర్ వరకు నమో భారత్ ర్యాపిడ్ రైలు లేదా మెమూ (వీజువీఖ) రైలును ప్రవేశపెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ మార్గంలో ప్రత్యేక రైలు అందుబాటులోకి వస్తే సుమారు మూడున్నర నుంచి నాలుగు గంటల్లోనే కరీంనగర్ చేరుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే దీనిపై రైల్వే శాఖ నుంచి అధికారిక ఆమోదం రావాల్సి ఉంది. ప్రస్తుతం కరీంనగర్ నుంచి కాచిగూడ మధ్య డెమూ ప్యాసింజర్ రైలు సర్వీసు అందుబాటులో ఉంది. ఈ రైలు జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మేడ్చల్ మీదుగా సుమారు 309 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఈ మార్గం - మిగతా3లో



అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్

- విమానం క్యాబిన్ లోకి ఇరుముడి తీసుకువెళ్లొచ్చు!
- విమానాల్లో ఇరుముడికి కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి
- వరుసగా మూడో ఏడాది భక్తులకు వెసులుబాటు కల్పించిన కేంద్రం
- క్యాబిన్ బ్యాగేజీగా ఇరుముడి తీసుకెళ్లేందుకు గ్రీన్‌సిగ్నల్
- విమానాశ్రయాలు, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు

పల్లె ప్రగతి ఏమైంది?

- రేవంత్ సర్కారుపై కేటీఆర్ ధ్వజం
- రేవంత్ పాలనలో పల్లె నుంచి పట్నం వరకు అభివృద్ధి కుంటుపడింది
- గ్రామ పంచాయతీల అభివృద్ధి వ్యయం తగ్గిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శ
- ఆర్బీఐ నివేదికను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు





కల్తీ మద్యం మరణాలు ప్రమాదం కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం!

- బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- మణిపూర్‌లో విషాదం..
- 15 మంది మృతి, 150 మందికిపైగా ఆస్పత్రిలో చికిత్స
- బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి..
- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

మహాన్ న్యూస్

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం













మంత్రి సీతక్క మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రతా పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మహేశ్వరం మండలంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సీతక్క, మీజ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, కొత్తగా మంజూరైన పింఛన్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (నూవీ) ఫేజ్-1 రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్త పింఛన్ల మంజూరు కోసం ప్రభుత్వం దాదాపు రెండు నెలల పాటు దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించిందని, పలుమార్లు గడువు పొడిగించిందని తెలిపారు. మొదట సుమారు 4.50 లక్షల దరఖాస్తులు రాగా, అనంతరం మరో 13 వేల మందిని అదనంగా గుర్తించామని పేర్కొన్నారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, భర్త లేని మహిళలతో పాటు ఎయిడ్స్, డయాలసిస్, బోధకాలు, తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి పింఛన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4.75 లక్షలకు పైగా కొత్త పింఛన్ల మొత్తాన్ని ఈ నెల 26వ తేదీన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఒక్కో సంఘానికి రూ. 10 లక్షల వరకు, అవసరాన్ని బట్టి రూ. 20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు చిన్న వ్యాపారాలు, మొబైల్ టిఫిన్ కేంద్రాలు, కుట్టు కేంద్రాలు, దుకాణాలు తదితర స్వయం ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. మహిళలకు భద్రత, గౌరవం, ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుమీద మంజూరు చేస్తున్నామని, రేషన్ కార్డులను కూడా మహిళల పేరుమీద అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 50 వేల నుంచి రూ.లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో 4,733 కొత్త పింఛన్లు మంజూరు పింఛన్లు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించామని, త్వరలో పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో వ్యాపార కేంద్రాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని, పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో లబ్ధిదారులకు తాగునీరు, భోజనం తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిస్తూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, ప్రజలు ఓపికతో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి సీతక్క అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులకు కొత్త పింఛన్లు అందించడం సంతోషకరమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి చేయూతనందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారు. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులు కూడా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని, వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ, కొత్త పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీజ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) డాక్టర్ కిరణ్మయి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, పీడీ డీఆర్డీఏ శ్రీలత, మహేశ్వరం ఎంపీడీఓ శారదమ్మ, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

దుబ్బాకలో ఘనంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ 12వ వార్షికోత్సవ వేడుకలు



మహాన్ న్యూస్, ?దుబ్బాక, నవంబర్ 21: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దుబ్బాక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, సభ్యులు కలిసి మహాసభ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ?కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మాడమైన రాజు మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి మరియు ముదిరాజ్ కులస్తుల ఐక్యత కోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి అందేలా సంఘం తరపున చొరవ తీసుకుంటామని తెలిపారు.?ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు దేవుని రాజు, దేవుని లక్ష్మయ్య, జంగిటి మల్లయ్య, చింతకింది నరసింహులు, బొజ్జ కనకయ్య, దేవుని ఎల్లయ్య, దేవుని బాలమల్లు, పరస కృష్ణ, మాడమైన బాలమల్లు, దేవుని భాస్కర్, మాడబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ఇంటర్ విలీన డ్రాఫ్టు 10 రోజుల్లో పబ్లిక్‌లో పెడ్తం

అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే ఫైనల్ చేస్తాం



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్: 21 ఇంటర్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్ హైదరాబాద్, స్కూల్ ఎడ్యుకేషన్లో ఇంటర్ విలీనంపై విద్యాశాఖ తయారు చేసిన డ్రాఫ్టు 10 రోజుల్లో పబ్లిక్ పెడ్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్ వెల్లడించారు. గురువారం ఆమె తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడా రు. ఇంటర్ విలీన సందర్భంగా తీసుకునే అంశాలపై ఇంకా అధికారికంగా ఎలాంటి నిర్ణయం చేయలేదని తెలిపారు. బయట జరిగేవన్నీ రూమర్స్ మాత్రమేన ని, వాటిని ఎవరూ నమ్మొద్దన్నారు. డ్రాఫ్టు టీచర్లు, లెక్చరర్లు, మేనేజ్ మెంట్లు, స్టూడెంట్లతోపాటు యూని యన్లతో ప్రత్యేకంగా సమావేశమవుతామనిచెప్పారు. అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే ప్రభుత్వం ఫైనల్ చేస్తుందన్నారు.

ఘనంగా దుబ్బాక మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు



మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 21: దుబ్బాక మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేట లో నిర్వహించినట్లు జీవివి కన్వీనర్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ బుచ్చిబాబు గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక శ్రీ టి చక్రపాణి డిసిఇబి సెక్రెటరీ సిద్దిపేట మరియు విశిష్ట అతిథులు బి రవీందర్ ధర్మాజీపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , కె .సంజీవ , వి .తిరుపతి లచ్చపేట, రామక్కపేట గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గార్లు విచ్చేయడం జరిగింది. ఈరోజు తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేట లో చెకుముకి టాలెంట్ సంబరాలు ఉదయం: 11 గంటల నుండి 12 గంటల వరకు 8వ, 9వ,10వ తరగతుల ఆంగ్ల మాధ్యం మండలం నుండి మండలంలోని ప్రభుత్వ , రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు ప్రైవేటు పాఠశాలల నుంచి ఒక్కొక్క పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ప్రతిభ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి టి చక్రపాణి డీసీబీ సెక్రెటరీ సిద్దిపేట గారు మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం అవగాహన పెంచుకొని శాస్త్రీయ సమాజంలో నిర్మాతలుగా రావాలని తెలపడం జరిగింది. విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే నేటి బాలలే సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని కొత్త పరిష్కారాలు పరిశోధనలు చేసి భారతదేశాన్ని ఉన్నతమైన స్థానంలో నిలబెట్టాలని తెలిపారు. గత 20 సంవత్సరాల నుంచి జన విజ్ఞాన వేదిక ప్రజల్లో ఉండే అపోహలను మూఢనమ్మకాలను తొలగించి విజ్ఞానవంతమైన సమాజానికి కృషి చేస్తుందని అభినందించారు. అలాగే జె వి వి కన్వీనర్ ఎస్ బుచ్చిబాబు మరియు డాక్టర్ ఎండి సాదత్ అలీ జె వి వి రాష్ట్ర కమిటీ మెంబర్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ కి విచ్చేసిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ ఉద్యమంలో మీరు అందరు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది.మండల స్థాయిలో విజేతలుగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు... ప్రభుత్వ పాఠశాల విభాగము నుండి నుండి ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగుండవెల్లి, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంభీర్ పూర్ తృతీయ బహుమతి పిఎంసి జెడ్పి జిహెచ్ఎస్ దుబ్బాక మరియు రెసిడెన్షియల్ ,మోడల్ స్కూల్ విభాగం నుండి ప్రథమ బహుమతి టీ జీ ఎం ఎస్ లచ్చపేట, ద్వితీయ బహుమతి టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ దుబ్బాక తృతీయ బహుమతి టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ రామక్కపేట మరియు ప్రైవేట్ పాఠశాల విభాగం నుండి ప్రథమ బహుమతి వివేకానంద విద్యాలయం దుబ్బాక మరియు ద్వితీయ బహుమతి రజనీకాంత్ రెడ్డి స్కూల్ దుబ్బాక , తృతీయ బహుమతులు మాస్టర్ మైండ్ దుబ్బాక, సరస్వతి గ్లోబల్ స్కూల్ దుబ్బాక ,విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థిని విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అందరూ మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా రాష్ట్ర స్థాయిలలో ప్రథమ ,ద్వితీయ స్థానాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం కన్వీనర్ ఎస్ బుచ్చిబాబు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి , శంకర్ , వేణుగోపాల చారి జ్యోతి, మదన్ మోహన్ ,నరేష్, శంకర్, శ్రీనివాస్,ప్రణయ్యాదగిరి, నరేశ్, రామచంద్ర రెడ్డి, సిఆర్పి నవీన్ కుమార్ మరియు దుబ్బాక మండల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు శిబిరాన్ని పరిశీలించిన జీహెచ్ఎంసీ కమిషనర్

మహాన్ న్యూస్ చీఫ్ ఎడిటర్



హైదరాబాద్. తెలంగాణా స్టేట్. ఖైరతాబాద్‌లోని 219వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద కొనసాగుతున్న నమోదు శిబిరాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నమోదు ప్రక్రియను సమీక్షించి, అర్హులైన కుటుంబాలకు పథకం గురించి అవగాహన కల్పించాలని, నమోదు ప్రక్రియ సజావుగా, సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిర్దేశిత గడువులోపు అర్హులైన కుటుంబాల నమోదు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.

మండల స్థాయి చెకుముకి పరీక్షలో సెయింట్ డాన్ బాస్కో పాఠశాలకు ప్రథమ స్థానం

ప్రతిభ చాటిన విద్యార్థినులు.. పాఠశాల యాజమాన్యం అభినందనలు



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ నవంబర్ :21 మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ పరీక్షలో జోగిపేట సెయింట్ డాన్ బాస్కో హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటారు. ఈ పరీక్షలో పాఠశాలకు చెందిన వై. ప్రగతి (10వ తరగతి), వి. అక్షిత (9వ తరగతి), చి. లిఖిత (8వ తరగతి) విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. విద్యార్థినుల విజయంపై పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు విద్యా, విజ్ఞాన రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పసుపు పంటలో సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్తల అవగాహన.

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది : 21-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. దిలావర్‌పూర్ మండలం బంసపల్లి గ్రామంలోని రైతు రత్నాకర్ రెడ్డి పసుపు తోటను శనివారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నిర్మల్ సమన్వయకర్త రాహుల్ విశ్వకర్మ, అండర్ గ్రాడ్యుయేట్ అసిస్టెంట్ ఎస్. హరీష్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. పంటను పరిశీలించిన అనంతరం, పసుపులో ఆశించే ప్రధాన తెగుళ్లైన దుంప కుళ్లు, ఆకు మచ్చ తెగుళ్ల నివారణకు రైతులకు సమగ్ర సస్యరక్షణ చర్యలను వివరించారు.





మహాన్ న్యూస్

షామీర్పేట మండలం తూముకుంట లోని దర్శన్ కన్వెన్షన్ హాల్లో నా ఆత్మీయ సోదరుడు ఐఏఎస్ పరికిపండ్ల నరహరి తమ్ముని కుమారుడి వివాహంలో పాల్గొన్న కర్నాటి

ఈరోజు నా అత్యంత సన్నిహితులు మా పద్మశాలి ముద్దుబిడ్డ పిలిస్తే పలికే ఐఏఎస్ పరికిపండ్ల నరహరి గారి తమ్ముని కుమారుడు రాజేష్ మయూరి వివాహ వేడుకలో పాల్గొన్న కర్నాటి మనోహర్ నాతోపాటు నా ఏకైక కుమారుడు యువ నాయకుడు కర్నాటి చంద్రకాంత్ పాల్గొనడం జరిగింది మరియు ఆ యొక్క వివాహ వేడుకలలో ఎంతో ఆప్యాయంగా పలకరించిన పరికిపండ్ల నరహరి గారు మా పద్మశాలి సమాజంలో మా నేత సమాజంలో మా చేనేత సమాజంలో ఒక వజ్రం వలె ఒక పద్మము వలె వికసించి మారుమూల గ్రామం నుండి నిరుపేద కుటుంబం నుండి అంచలంచలుగా ఎదుగుతూ , ప్రస్తుతం పరికిపండ్ల నరహరి గారు 2001 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రస్తుతం ఆయన భారత ప్రభుత్వం లోని గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ లో భూ వనరుల విభాగంలో జాయింట్ సెక్రటరీగా న్యూఢిల్లీలో పనిచేస్తున్నారు. మరి మా పద్మశాలి ముద్దుబిడ్డ చిన్న కు గ్రామం నుండి అంచలంచలుగా ఎదుగుతూ ఈరోజు భారత ప్రభుత్వంలో అత్యంత భూ పరిపాలన విభాగంలో జాయింట్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న నా సోదరుడు నాకు అత్యంత సన్నిహితుడు బీసీ ముద్దుబిడ్డ పద్మశాలి ముద్దుబిడ్డ చేనేత ముద్దుబిడ్డ నేత బిడ్డ ప్రస్తుతం వీరు ప్రజల కోసం పరితపిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఎన్నో సేవలు అందిస్తూ ప్రతిరోజు ప్రతిదినం అనుదినం అనుక్షణం ప్రతి దినం ప్రతిక్షణం ప్రజల కోసం పరితపిస్తూ 24/7 సేవలందిస్తున్న నా సోదరుడు పరికిపండ్ల నరహరి గారికి మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మరియు నీకు జన్మనిచ్చిన నీ తల్లితండ్రులకు పాదాభివందనాలు తెలుపుతూ ఎందుకనగా మా జాతిలో మా నేత లో మా చేనేతలో మీరు ఒక పద్మము వలె ఒక వజ్రం వలె అంచలంచలుగా ఎదుగుతూ నేడు కేంద్ర ప్రభుత్వంలో అత్యంత విలువగల భూ సంస్కరణల విభాగంలో జాయింట్ సెక్రటరీగా సేవలందిస్తూ మీరు నిరుపేదలకు గూడు లేని వారికి గుడిసెలో ఉన్న వారికి పక్కా గృహాలు నిర్మించి మీరు ఎంతో పేరు ప్రఖ్యాతలు పొంది భారత ప్రభుత్వం చే భారత ప్రధానమంత్రి గౌరవనీయులు నరేంద్ర మోడీ గారిచే ఎన్నో ప్రశంసలు అందుకొని ఎన్నో అవార్డులు రివార్డు అందుకొని నేడు ఈ స్థాయిలో ఎదిగినందుకు మా పద్మశాలి సమాజం మా నేత సమాజం మా చేనేత సమాజం మా బడుగు బలహీన వర్గాల సమాజం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల సమాజం మేమందరం కూడా మీ సేవలను అభినందిస్తూ ఆనందిస్తూ హర్షిస్తూ గర్విస్తూ ఆనందం వ్యక్తపరుస్తూ మీరు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఆదివాసీలకు అట్టడుగు వర్గాలకు అందరికీ కూడా మీ సేవలు అందించాలని మీరు మరిన్ని ఉన్నత పదవులు పొంది భారతదేశంలోనే ఒక బీసీ బిడ్డగా ఒక పద్మశాలి బిడ్డగా ఒక నేత బిడ్డగా మీరు మీ గ్రామానికి మీ మండలానికి మీ జిల్లాకు అలాగే మన తెలంగాణ రాష్ట్రానికి మరింత పేరు ప్రఖ్యాతలు పొంది మీరు భారతదేశంలోనే అత్యంత విలువ గల బంగారు పతకాన్ని భారత రాష్ట్రపతితే వారి హస్తములచే బంగారు పథకాన్ని పొందాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే మీ సోదరుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్



కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫీచర్ట్ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి మరొక్కసారి నా సోదరుడు నా అత్యంత సన్నిహితుడు ఐఏఎస్ పరికిపండ్ల నరహరి గారికి ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలుపుతూ మీ కర్నాటి

ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలు ..

చిన్నకోడూరులో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

రాష్ట్ర మాస్ ప్రచార కార్యదర్శి ప్రభు రాజ్





మహాన్ న్యూస్,సిద్దిపేట, నవంబర్ 21: సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మయ్య, పంపరి కనకయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిద్దిపేట జిల్లా ఫిషర్‌మెన్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్,రాష్ట్ర మాస్ ప్రచార కార్యదర్శి ప్రభు రాజ్ గంగపుత్ర, పూలమాలలు వేసి గంగపుత్రులకు ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గంగపుత్రులు ధైర్యసాహసాలకు మారుపేరని కొనియాడారు.ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ చేపల వేటను వృత్తిగా కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న గొప్ప వృత్తిదారులు మత్స్యకారులని పేర్కొన్నారు.మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు,ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం డైరెక్టర్లు, సలహాదారులు,సభ్యులు, సంఘం నాయకులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై విద్యార్థుల అవగాహన కార్యక్రమం

నీటి పొదుపుపై నృత్యం, నాటికలతో సందేశం



మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 21: ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవక భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో నీటి ప్రాధాన్యత, పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మాస్టర్‌మైండ్స్ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, నాటికల రూపంలో నీటి కొరత వల్ల ఎదురయ్యే సమస్యలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే తాగునీరు, సాగునీటికి ఎదురయ్యే ఇబ్బందులను వివరిస్తూ నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని సందేశాన్ని అందించారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరిబాబు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి ప్రతి చుక్క ఎంతో విలువైనదని, నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో పొదుపు అలవాట్లు పెంపొందించాలని, నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హరే కృష్ణ మెహతా గారి జయంతి సందర్భంగా అభినందనలు

శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

హరికృష్ణ మెహతా గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 21 నవంబర్ 1899 రోజున మరణము, 2 జనవరి 1987 రోజున భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు భారత స్వాతంత్ర ఉద్యమంలో పేరుపొందిన వ్యక్తి ఇతను 1946 నుండి 1950 వరకు తిరిగి 1956 నుండి 1961 వరకు ఒడిస్సా ముఖ్యమంత్రిగా పని చేసినాడు అతను ఉత్కల్ కేసరి అనే ముద్దు పేరుతో ప్రసిద్ధి చెందినాడు మొదటి ఒరిస్సా ముఖ్యమంత్రి పదవీకాలం 19 అక్టోబర్ 1956 నుండి 25 ఫిబ్రవరి 1961 వరకు పదవీకాలం 23 ఏప్రిల్ 1946 నుండి 12 మే 1950 వరకు బొంబాయి గవర్నర్ పదవీకాలం, 2 మార్చ్ 1955 నుండి 14 అక్టోబర్ 1956 వరకు పార్లమెంటు సభ్యుడు లోక్‌సభ పదవీకాలం 1952 నుండి 1955 వరకు పరిశ్రమలు సరఫరా మంత్రి 13 మే 1915 నుండి 26 డిసెంబర్ 1950 వరకు వ్యక్తిగత వివరాలు జననము హరే కృష్ణ మెహతా 21 నవంబర్ 1899 రోజున అగర్భద బెంగాల్ ప్రెసిడెన్సియల్ బ్రిటిష్ ఇండియా మరణము, 2 జనవరి 1987 వయసు 87 సంవత్సరంలో రాజకీయ పార్టీ భారతీయ జాతీయ కాంగ్రెస్ ఒరిస్సా జన కాంగ్రెస్ జనతా పార్టీ జీవిత భాగస్వామి సుభద్ర మెహతాబ్ సంతానం భర్మ హరి మెహతాబ్ కళాశాల రావెన్షా కళాశాల భాష ఒడిశా ఇంగ్లీష్ కాలవ్యవతి కలోనియల్ పోస్ట్ కలోనియల్ ఇండియా సాహిత్య ప్రక్రియ చరిత్ర జీవిత చరిత్రలు విద్యాసిద్ధాంతాలు విషయం భారతీయ రాజకీయాలు చరిత్ర క్రియాశీల సంవత్సరాలు 1900 నుండి 1987 వరకు పరిశుద్ధ పురస్కారాలు సాహిత్య అకాడమీ అవార్డు జీవితం తొలి దశ హరే కృష్ణ మెహతా ఒడిశా రాష్ట్రం భద్రత జిల్లాలోని అగర్పాడు గ్రామంలో జన్మించినాడు అతను ఒక కూలిన ఖండాయ కుటుంబంలో కృష్ణచరందాస్ తోపా దేవి దంపతులకు జన్మించినాడు భద్రక పట్టణంలోని ఉన్నత పాఠశాల నుండి తన మెట్రిక్యులేషన్ పరీక్షలు ఉత్తీర్ణుడైన తర్వాత కటక్ లోని రావెల్శ కళాశాలలో చేరాడు కానీ 1921లో తన చదువును విడిచిపెట్టి స్వాతంత్ర ఉద్యమంలో చేరినాడు రాజకీయ జీవితం మెహతా జైలు పాలయ్యాడు దేశద్రోహం ఆరోపణలు ఎదుర్కొన్నాడు హాజరు 19 24 నుండి 19 28 వరకు బాలాసోర్ జిల్లా బోర్డు చైర్మన్గా పనిచేసినడు అతను నైటు 24 లో బీహార్ ఒడిశా కౌన్సిల్ సభ్యుడు అయ్యాడు అతను ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో చేరి 1930లో మళ్ళీ జైలు పాలయ్యాడు 1932లో పూరీలు జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సభల కోసం కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఎన్నికయ్యారు పార్టీని నిషేధించినప్పటికీ అతడిని నిర్బంధంలో తీసుకున్నారు 1934లో అతను ఒడిస్సా లో మొదటిసారిగా తన పూర్వీకుల ఆలయాన్ని తెరిచి అందరికీ ప్రవేశం కల్పించినాడు తర్వాత అగర్పహాడ్ లో అతను గాంధీ కర్మ మందిరాన్ని ప్రారంభించాడు అతను 1930 నుండి 1931 వరకు మళ్ళీ 1937లో ఉతుకల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసినాడు 1938లో సుభాష్ చంద్రబోస్ చేత కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కి నామినేట్ అయ్యాడు 1938 నుండి 1946 వరకు మళ్ళీ 1946 నుండి 1950 వరకు కొనసాగినాడు అతను 1938లో రాష్ట్ర ప్రజల విచారణ కమిటీ అధ్యక్షుడిగా ఉన్నాడు సదన చట్టం రద్దు చేయాలని పూర్వపు సంస్థానాలను ఒడిస్సా రాజ్యంలో విలీనం చేయాలని పాలకులకు సిఫారసు చేసినాడు అతను 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు 1942 నుండి 1945 వరకు జైలు శిక్ష అనుభవించినాడు మెహతాబ్ 1846 ఏప్రిల్ 23 నుండి 1950 మే 12 వరకు ఒడిస్సా మొదటి ముఖ్యమంత్రిగా పని చేసినాడు అతను 1950 నుండి 1952 వరకు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిగా 1952లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ జర్నల్ సెక్రటరీగా పనిచేసినాడు అతను 1955 నుండి 1956 వరకు బొంబాయి గవర్నర్గా వ్యవహరించినాడు పదవికి రాజీనామా చేసి మళ్ళీ 1956 నుండి 960 వరకు ఒడిశా ముఖ్యమంత్రిగా అయ్యాడు అతను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పూర్వపు రాచరిక రాష్ట్రాల విలీనం సమైక్యత రాజధాని కటక్ నుండి భువనేశ్వర్ కు మార్చడం బహుశా ప్రయోజన హిరాకుడ్ డ్యామ్ మంజూరు నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషించినాడు అతను నైజం 62 లో అంగుళం నుండి లోక్ సభకు ఎన్నికయ్యారు 1966లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అయ్యాడు 1966లో అతను కాంగ్రెస్కు రాజీనామా చేసి ఒరిస్సా జన కాంగ్రెస్కు నాయకత్వం వహించినాడు అతను 1967 నుండి 1971 వరకు 1974లో ఒడిశా శాసనసభకు ఎన్నికయ్యారు అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా నిరసన తెలిపినందుకు 1976లో జైలు పాలయ్యాడు అవార్డులు



గౌరవాలు అతను ఒరిస్సా సాహిత్య అకాడమీ సంగీత నాటక్ అకాడమీ 2 పర్యాయాలు అధ్యక్షుడుగా ఉన్నాడు అతను ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నాడు గౌరవ డిలిట్ ఉత్కల్ విశ్వవిద్యాలయం నుండి సాగర్ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నాడు ఒడిశా రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ ఒడిస్సా స్టేట్ పబ్లిక్ అత్యున్నత లైబ్రరీ సిస్టం అతని పేరును హరే కృష్ణ మహతాబ్ స్టేట్ లైబ్రరీగా పేరు కొనబడింది ఇది 1959లో రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో మూడు ఎకరాల ప్రాంగణంలో స్థాపించబడింది ఈరోజు హరికృష్ణ మెహతాబ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫుట్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితులు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

జాతీయ న్యాయ సేవధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాదికర సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి భవాని చంద్ర గారు వచ్చేనెల 12వ తేదీన జరిగే జాతీయ లోక్ సందర్భంగా పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ నవంబర్ :21





సంగారెడ్డి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో వచ్చే నెల 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ జి. భవానీ చంద్ర గారు అధ్యక్షత వహించారు. జాతీయ లోక్ అదాలత్ ప్రాధాన్యతను వివరిస్తూ, ఎక్కువ సంఖ్యలో పెండింగ్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాజీ పడదగిన కేసులను గుర్తించి, వాటి వివరాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, కుటుంబ వివాదాలు, సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు తదితర కేసులను లోక్ అదాలత్‌కు తీసుకురావడానికి కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా ఇరుపక్షాల అంగీకారంతో కేసులు త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని, దీనివల్ల కక్షిదారులకు సమయం, న్యాయపరమైన ఖర్చులు ఆదా కావడంతో పాటు, ఇరుపక్షాల మధ్య సఖ్యత నెలకొనే అవకాశం ఉంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. పోలీసు అధికారులు తమ పరిధిలోని కేసులలో సంబంధిత కక్షిదారులను సంప్రదించి, లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించాలని సూచించారు. కేసుల పరిష్కారానికి అవసరమైన సహకారాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందించాలని కోరారు. అలాగే, లోక్ అదాలత్‌కు హాజరయ్యే కక్షిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కేసుల వివరాలను సక్రమంగా సిద్ధం చేసి సంబంధిత న్యాయస్థానాలకు అందజేయాలని సూచించారు. “రాజీ మార్గమే ఉత్తమ మార్గం” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు న్యాయ సేవాధికార సంస్థ, పోలీసు శాఖ సమన్వయంతో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో ప్రజలు తమ పెండింగ్ వివాదాలను రాజీ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర గారు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి సౌజన్య గారు, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సంగారెడ్డి, నారాయణఖేడ్, జహీరాబాద్, ఆర్ సి పురం, డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్, గవర్నమెంట్ ప్లీడర్, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత న్యాయశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఘనంగా తోపాజీ అనంత్ కిషన్ జన్మదిన వేడుకలు

ఐబీ గెస్ట్ హౌస్‌లో కేక్ కట్ చేయించి

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగ్గారెడ్డి

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ నవంబర్ :21

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ జన్మదిన వేడుకలు సంగారెడ్డిలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరై తోపాజీ అనంత్ కిషన్‌తో కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో





హాజరై తోపాజీ అనంత్ కిషన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఐబీ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో జన్మదిన వేడుకలు సందడిగా సాగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జార్జ్, మహేష్ ముదిరాజ్, రమేష్, గంగేరి శ్రీహరి,కుమార్, కరంజీత్ సింగ్ తో పాటు తోపాజీ అనంత్ కిషన్ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

అక్షయ్ వెంకటేష్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్

ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న అక్షయ్ వెంకటేష్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం అక్షయ వెంకటేష్ జననము 21 నవంబర్ 1981 రోజున గణిత శాస్త్రజ్ఞుడు న్యూఢిల్లీలో జన్మించిన అక్షయ 36 రేండ్ల వయసులో తన తల్లిదండ్రులతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్లిపోయాడు ప్రస్తుతం స్టోన్ ఫోర్ విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్ర ప్రొఫెసర్గా పనిచేస్తున్నాడు అక్షయకు భౌతిక శాస్త్రం గణిత శాస్త్రాలు అంటే చాలా ఇష్టం ఇప్పటికే గణిత శాస్త్ర రంగంలో చేసిన కృషికి గాను పలు పురస్కారాలను అందుకున్నాడు జననము 21 నవంబర్ 1981 రోజున వయసు 45 సంవత్సరములు నివాస స్థలము న్యూఢిల్లీ భారతదేశం జాతీయత ఆస్ట్రేలియా రంగము గణిత శాస్త్రము వృత్తి సంస్థలు ఇనిస్ట్యూట్ ఫర్ అడ్వాన్స్ స్టడీ 2005 2006 2018 కోరెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్ 2006 మరియు 2008 చదువుకున్న సంస్థలు పెన్సిల్ విశ్వవిద్యాలయం వేస్ టర్న్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయం పరిశోధన సలహాదారులు పీటర్ ప్రసిద్ధి గణిత శాస్త్ర సేవలు ముఖ్యమైన పురస్కారాలు సేలం ప్రైస్ 2007 శాస్త్ర రామానుజన్ ప్రైస్ 2008 ఇన్ఫోసిస్ ప్రైస్ 2016 ఫీల్డ్ మోడల్ 2018 ప్రారంభ సంవత్సరాలు వెంకటేష్ భారత దేశంలోని న్యూఢిల్లీలో జన్మించినాడు అతని కుటుంబం తాను రెండు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు పచ్చిమాశ్చర్యలోని పేర్తుకు వలస వెళ్ళింది అతను స్కాచ్ కాలేజీలో చదివినాడు అతని తల్లి శ్వేత డిక్కీ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్గా పనిచేస్తుంది బాల మేధావి అయిన వెంకటేష్ రాష్ట్ర గణిత ఓలంపియాడ్ కార్యక్రమంలో ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం నిర్వహించే బాధ్యతర శిక్షణ తరగతులకు హాజరయ్యారు 1993 లో కేవలం 11 ఏళ్ల వయసులో వర్జీనియాలోని విలియంబర్గులో జరిగిన 24వ అంతర్జాతీయ ఫిజిక్స్ మరుసటి సంవత్సరం ఆయనను గణితం పై తన దృష్టిని మార్చుకున్నాడు ఆస్ట్రేలియన్ మ్యాథమెటి కల్ ఒలంపియాడ్ లో రెండవ స్థానంలో నిలిచిన తరువాత , 6 వ ఆసియా పాసఫిక్ మ్యాథమెటిక్స్ ఓలంపియాడ్ లో రజిత పథకాన్ని గెలుచుకున్నాడు 94లో హాంగ్కాంగ్లో జరిగిన అంతర్జాతీయ గణిత ఓలంపియాడ్ లో కాంస్య పథకం సాధించినాడు అతను అదే సంవత్సరం తన మాధ్యమిక విద్యను పూర్తి చేశాడు. వెస్టన్ ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయంలో ప్రవేశించే ముందు 13 ఇల వయసులో అక్కడ చదివిన అతిపెన్న వయసుకుడిగా చరిత్ర ఎక్కాడు వెంకటేష్ మూడేళ్లలో నాలుగేళ్ల కోర్స్ పూర్తిచేసి 16 ఏళ్ల వయసులో విశ్వవిద్యాలయం నుండి ప్యూర్ మ్యాథమెటిక్స్ లో ఫస్ట్ క్లాస్ సంపాదించిన అతిపెద్ద వయసుకుడిగా చరిత్ర సృష్టించినాడు సైన్స్ ఇంజనీరింగ్ డెంట్రిస్ట్ లేదా మెడికల్ సైన్స్ ఫ్యాకల్టీ నుండి సంవత్సరంలో అత్యున్నత గ్రాడ్యుయేట్గా జేపీ ఫుడ్స్ మెమోరియల్ ప్రైస్ పొందినాడు యుడబ్ల్యూఏ లో ఉన్నప్పుడు అతను ఆనర్స్ క్రికెట్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు ఒకడు పరిశోధనలు వెంకటేష్ 1998లో పీటర్ సర్నక్ ఆధ్వర్యంలో ప్రిన్సి టర్న్ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ ప్రారంభించినాడు అతను దానిని 2002లో పూర్తి చేశాడు అతను లిమిటింగ్ ఫార్మ్ ఆఫ్ ట్రస్ట్ ఫార్ములాను రూపొందించినాడు పోస్ట్ గ్రాడ్యుయేట్ అధ్యయనం కోసం మార్కెట్ ఫెలోషిప్ అతనికి సహాయపడింది ఆ తరువాత మసాజ్ సెక్స్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పోస్ట్ డాక్టర్ రూరల్ పదవి పొందినాడు అక్కడ అతను సి ఎల్ ఈ మూడు బోధకుడిగా పని చేసినాడు వెంకటేష్ 2004 నుండి 2006 వరకు క్లే మ్యాథమెటిక్స్ ఇనిస్ట్యూట్ నుండి క్లే రీసెర్చ్ ఫెలోషిప్ పొందినాడు న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోని కోరంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్ లో అసోసియేట్ ప్రొఫెసర్గా పనిచేశాడు అతను 2005 నుండి 2006 వరకు ఇనిస్ట్యూట్ ఫర్ అడ్వాన్స్ స్టడీ ఐఏఎస్ లో స్కూల్ ఆఫ్ మ్యాథమెటిక్స్ సభ్యులుగా ఉన్నాడు 2008 సెప్టెంబర్ 1న స్టాండ్ ఫర్డ్ విశ్వవిద్యాలయంలో పూర్తిగా ప్రొఫెసర్ అయ్యాడు 2017 మరియు 2018 లో ఐఏఎస్ లో



విశిష్ట విజిటింగ్ ప్రొఫెసర్గా పనిచేసిన తరువాత అతను 2018 ఆగస్టు మధ్యలో శాశ్వత అధ్యాపక సభ్యునిగా ఐఏఎస్ కి తిరిగి వచ్చాడు పురస్కారాలు సేలం పురస్కారం గణిత శాస్త్రంలో ఫోర్యన్ శ్రేణి సిద్ధాంతం పై చేసిన కృషికి అందజేశారు 2007లో పలక ఫెలోషిప్ 2008లో శాస్త్ర రామానుజన్ పురస్కారం 2010లో ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ మ్యాథమెటిక్స్ లో ఉపన్యాసకునిగా ఆహ్వానం 2016లో ఇన్ఫోసిస్ పురస్కారం మ్యాథమెటికల్ సైన్స్ విభాగంలో 2017లో ఆస్ట్రాస్ కి పురస్కారం 2018 లో ఫీల్డ్ మోడల్ ఈరోజు అక్షయ వెంకటేష్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్స్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యువతుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ప్రబోధన్కర్ తాకరే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్

ప్రబోధనకర్ టాకరే గారి ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 17 సెప్టెంబర్ 185 రోజున జన్మించినాడు మరణము 20 నవంబర్ 1973 రోజున కేశవ్ సీతారాం పాల్వెల్కర్ కేశవ్ సీతారాం టాకరే మరియు కేశవ్ సీతారాం దూడపర్కర్ అని కూడా పిలవబడినప్పటికీ సాధారణంగా తన కలం పేరు ప్రబోధనకర్ టాకరితో ప్రసిద్ధి చెందినాడు ఒక భారతీయ సంఘ సంస్కర్త రచయిత మరియు రాజకీయ నాయకుడు ఆయన మూఢనమ్మకాలు అంటరానితనం బాల్యవివాహాలు మరియు కట్నం వంటి వాటికి వ్యతిరేకంగా ప్రచారం చేశాడు ఆయన విస్తృతంగా రచనలు చేసిన రచయిత కూడా పుట్టింది కేశవ సీతారాం పాల్వెల్కర్ 17 సెప్టెంబర్ 1885 రోజున పాల్వెల్ బొంబాయి ప్రెసి డటటన్సి బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం మహారాష్ట్ర భారతదేశం మరణము 20 నవంబర్ 1973 రోజున వయసు 88 సంవత్సరములు బొంబాయి మహారాష్ట్ర భారతదేశం ఇతర పేరు కేశవ్ సీతారాం దూడక్కర్ విద్య కలకత్తా విశ్వవిద్యాలయం మృత్తులు రచయిత రాజకీయవేత్త సామాజిక కార్యకర్త సంయుక్త మహారాష్ట్ర ఉద్యమం జీవిత భాగస్వామి రామాబాయి తాకరే సంతానం 8 మంది బాల్ తాకరితో సహా తండ్రి సీతారాం సాకరే బంధువులు తాకరే కుటుంబాన్ని చూడండి మహారాష్ట్ర భాష రాష్ట్రం కోసం విజయవంతంగా ప్రచారం చేసిన సంయుక్త మహారాష్ట్ర సమితి యొక్క కీలక నాయకులను ఆయన ఒకరు శివసేనను స్థాపించిన మరాఠీ అనుకూల నాయకుడైన భానుతాకరేకు ఆయన తండ్రి ఆయన శివసేన మాజీ అధ్యక్షుడు మరియు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్తర తాకరే మరియు మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజు తాకరులకు తాత కూడా కూలీలు ఆయన పేరు మీద ఒక పాఠశాల ఉంది బాల్యం కేశవ్ థాకరే పుట్టిన పేరు కేశవ్ పాన్వెల్కర్, 1885 సెప్టెంబర్ 17 రోజున పాన్వెల్ లో వాయువుగా భారత దేశంలో మూలాలున్న చంద్ర సేమియా కాయ్స్థా ప్రభు కుటుంబంలో జన్మించినాడు అతని ఆత్మకథ మాలి జీవంగత ప్రకారం అతని పూర్వీకులలో ఒకరు మరాఠా పాలకులలో కోటలో కిళ్ళే దారిగా ఉండేవారు అతని ముత్తాత కృష్ణాజి మాధవ్ అప్ప సాహెబ్ రాయగడలోని పాలీలో నివసించగా అతని తాత రామచంద్ర దికోబా దూడకర్ పాన్వేల్లో స్థిరపడ్డాడు కేశవ తండ్రి సీతారాం సీతారామచంద్ర దూడబ్కర్ గా జన్మించినాడు కానీ సాంప్రదాయం ప్రకారం పెరిగిన ఆ తర్వాత పాన్వెల్కర్ అని ఇంటిపేరును స్వీకరించినాడు అయితే తన కొడుకులు పాఠశాలలో చేర్పించేటప్పుడు అతనికి ఠాక్రే అనే ఇంటి పేరు ఇచ్చారు ఇది దూడప్కర్ కంటే ముందు వారి అసలు ఇంటి పేరు అని చెబుతారు భారతదేశంలో జన్మించిన బ్రిటిష్ రచయిత విలియం మేక్ పీస్ తాకరే అభిమాని అయిన కేశవ్ తరువాత తన ఇంటిపేరు స్పెల్లింగ్స్ను అంగీకరించినాడు కేశవ్ ఇంకా యుక్త వయసులో ఉన్నప్పుడు 1902లో ప్లేగు మహమ్మారిలో అతని తండ్రి మరణించినాడు కేశవ్ పన్వెల్ కళ్యాణ్ భారామతి మరియు బొంబాయి ప్రస్తుతం బొంబాయిలలో విద్య అభ్యసించినాడు బొంబాయి ప్రెసిడెన్షియల్ వెలుపల అతను దేవాస్ లోని సెంట్రల్ ప్రేవెన్సీలో విక్టోరియా ఉన్నత పాఠశాలలో ఆ తర్వాత కలకత్తా విశ్వవిద్యాలయంలో చదువుకున్నాడు అతను చివరకు బొంబాయిలో స్థిరపడ్డాడు కేశవ్ థాకరే వినాయకరావు తాకరే మరియు యశ్వంత్ అనే ఇద్దరు సోదరులు ఉన్నారు వ్యక్తిగత జీవితం కేశవ్ థాకరే భార్య రమాబాయి తాకిరే ఆమె 1943లో మరణించింది వారికి 8 మంది పిల్లలు ఉన్నారు బాల్ థాకరే శ్రీకాంత్ రాజ్ ఠాక్రే తండ్రి రమేష్ దాక్రి ప్రభావతి పామా టింనోస్ సరళ గడ్గరి సుశీల గుప్తే సంజీవని సుకరం సంజీవని దేవేంద్ర ఫన్వీస్ పిఎంని లోని హాలులో ప్రబోధన్కర్ చిత్రపటాని ఆవిష్కరించినాడు ఇది చాలా కాలంగా జరగాల్సి ఉందని ఆయన అన్నారు ఫడ్నవిస్ మాట్లాడుతూ సమాజం నిరక్షరాస్యత అంటరానితనం మూఢనమ్మకాల బారిన పడినప్పుడు ప్రబోధన్కర్ గారు అన్ని ప్రతికూలతలకు వ్యతిరేకంగా పోరాడి ఈ



సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా అభిప్రాయ వాతావరణాన్ని సూచించినాడు అని అన్నారు ఆయన మనవడు ఉద్ధోతాకరే కూడా బాల్యవివాహాల నిర్మూలన అంటరానితనం నిర్మూలన మరియు మహిళా సాధికారికను కల్పించడంలో తన తాత చేసిన సామాజిక సంస్కరణ వాద కృషిని వివరించాడు ఈరోజు ప్రబోధనకర్ తాకరే గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

బీజేఎల్పి నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది : 21-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. తెలంగాణ ఉద్యమకారుల స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల రాంచందర్ బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల రాంచందర్ గారు తన ముఖ్య అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పాకాల రాంచందర్ గారితో పాటు ఆకుల కిషన్, ప్రశాంత్, పాకాల మణికంఠ, సాయి సందీప్, అభినవ్, సిద్ధార్థ్, ఆనంద్ వర్ధన్, భాస్కర్, భరత్విన్, క్షితిజ్, వంశీ, సాయి, విష్ణు, భీమ్ తదితరులు కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ గారి నాయకత్వం, బీజేపీ సిద్ధాంతాలు, దేశ అభివృద్ధి కోసం పార్టీ చేస్తున్న కృషి పట్ల ఆకర్షితులై వీరంతా బీజేపీలో చేరారు. బీజేపీని జిల్లా లో మరియు రాష్ట్రం లో మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



చేయాలని ఈ సందర్భంగా వారు సంకల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, , కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యం రెడ్డి,రావుల రామ్నాథ్ , మాజీ కౌన్సిలర్ అకోజీ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రామన్ పరిమళ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న రమణ పరిమళ గారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 21 నవంబర్ 1948 రోజున బీజగణితానికి ఆమె చేసిన కృషికి ప్రసిద్ధి చెందిన ఒక భారతీయ గణిత శాస్త్రవేత్త ఎమీరి విశ్వవిద్యాలయంలో గణిత శాస్త్రంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ విశిష్ట ప్రొఫెసర్ చాలా సంవత్సరాలు ఆమె ముంబైలోని టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ టి ఐ ఎఫ్ ఆర్ లో ప్రొఫెసర్ గా ఉన్నారు పుట్టింది 21 నవంబర్ 1948 ప్రస్తుతం వయస్సు 77 సంవత్సరంలో విద్య ముంబై విశ్వవిద్యాలయం టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ అవార్డులు శాంతి స్వరూప్, భట్ నగర్ అవార్డులు 1987 శాస్త్రీయ వృత్తి క్షేత్రాలు బీజగణితం పని ప్రదేశాలు ఏ మేరీ విశ్వవిద్యాలయం డాక్టరోల్ సలహా గారు ఆర్ శ్రీధరన్ డాక్టరేట్ విద్యార్థులు సుజాత రామ్ దొరై సురేష్ వెనపల్లి ఆమె ఇన్ఫోసిస్ ప్రైస్ 2019 మరియు 2022 కోసం గణిత శాస్త్రాల జ్యూరీలో మరియు 2021 మరియు 2023 ప్రైస్ ఎంపిక కమిటీలో ఉన్నారు నేపథ్యం పరిమళ భారత దేశంలోని తమిళనాడులో పుట్టింది పెరిగింది ఆమె చెన్నైలోని శారద విశ్వవిద్యాలయ బాలికల ఉన్నత పాఠశాల మరియు స్టెల్లా మారీస్ కళాశాలలో చదువుకుంది ఆమె 1968 లో బిఎస్సి మరియు 1970లో మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి ఎం ఎస్ సి పట్టాలను పొందింది ఎఫ్ ఆర్ కు చెందిన ఆర్ శ్రీధరన్ ఆమె సలహాదారుగా ఉన్నాడు 1987లో ఆమె భారత దేశంలో అత్యున్నత విజ్ఞాన శాస్త్ర పురస్కారమైన శాంతి స్వరూప్ భట్నాగర్ బహుమతిని గెలుచుకుంది ఆమె భారత జాతీయ విజ్ఞాన అకాడమీ న్యూఢిల్లీలో ఫెలో ఎంపిక చేసిన ప్రచురణాలు గౌరవాలు 20 20 లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అధిపతి శృతి ఇరానీ రమణ పరిమళ మరియు ఇతర పదిమంది భారతీయ మహిళ శాస్త్రవేత్తల పేర్లతో భారత దేశవ్యాప్తంగా ఉన్న సంస్థలలో పీఠాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు పరిమళ 1994లో జ్యూరిచ్ లో జరిగిన అంతర్జాతీయ గణిత శాస్త్రవేత్తల కాంగ్రెస్ ఆహ్వానిత ముక్తగా పాల్గొని కోట్రానిక్ ఫారంల అధ్యయనం జూమితితో కొన్ని సంబంధాలు అనే అంశంపై ప్రసంగించిన ఆమె 2010లో హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్లో రెండు డైమెన్షన్స్ ఫీల్డ్ లపై లేని గ్రూపులకు అంకగణితం అని అంశంపై ప్లీనరీ ప్రసంగం ఇచ్చినారు ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ ఫెలో భారత జాతీయ సైన్స్ అకాడమీ ఫెలో 1987లో పట్నాగర్ అవార్డు 2024లో లండన్ మ్యాథమెటికల్ సొసైటీ గౌరవ సభ్యత్వం 1999లో లవ్ సాంగ్ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ 2003లో శ్రీనివాస రామానుజన్ జన్మ జయంతి పురస్కారం టి డబ్ల్యూ ఏ ఎస్ గణిత శాస్త్ర బహుమతి 2005 అమెరికన్ మ్యాథమెటికల్ సొసైటీ ఫెలో 2012 ఈరోజు రమణ పరిమళ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటే

స్వర్గీయులు కొండా హనుమంతు రావు గారి మరణ వార్త తెలిసి దిబ్రాంతి వ్యక్తపరుస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ మీ కర్నాటి



పెద్దలు మా పద్మశాలి కురవృద్ధులు అందరికి సుపరిచితులు , 85 సంవత్సరముల వయసులో నిన్న సాయంత్రం అనగా, 20,11,2026, రోజున మరణించినాడని తెలిసి విచారణ వ్యక్తపరుస్తూ సంతాపం ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం స్వర్గీయులు కొండ హనుమంతు రావు గారు మా పద్మశాలి సమాజంలో మా నేత సమాజంలో మా చేనేత సమాజంలో అందరికీ చేయూతనిచ్చి ఈరోజు భగవంతుని సన్నిధికి చేరినందుకు ఆ భగవంతుడిని వేడుకొనేది ఏమిటి అనగా కొండ హనుమంతరావు గారిని స్వర్గలోకాలకు తీసుకువెళ్లాలని వారి ఆత్మకు శాంతించాలని మరియు వీరు తెలంగాణ జాతిపిత మాజీ మంత్రివర్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వారసులుగా చెప్పుకుంటారు మరియు వీరు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం మహిళా నాయకురాలు నా సోదరి రావిరాల సంధ్యారాణికి స్వయాన తండ్రిగారు హనుమంతరావు గారి సేవలను గుర్తిస్తూ మీరు మా పద్మశాలి సమాజానికి మా నేత సమాజానికి మా చేనేత సమాజానికి బీసీలకు ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు అందరికీ మీ సేవలు అందించి ఈరోజు మీరు మా నుండి కానరాని లోకాలకు వెళ్లినందుకు చింతిస్తున్నాను బాధిస్తున్నాను దుఃఖిస్తున్నాను కన్నీటి ధారలతో కర్నాటి మనోహర్ సంతాపం ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ మీ ఆత్మ శాంతించాలని అలాగే ఆ భగవంతుడు మీ కుటుంబానికి అండగా నిలబడి నీ కొడుకులు మీ కోడళ్ళు నీ బిడ్డలు నీ అల్లుళ్ళు నీ మనవళ్ళు నీ మనవరాళ్లు అందరికీ ఆ భగవంతుడు ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే మన ఇద్దరము సుపరిచితులము అని మరొక్కసారి తెలుపుతూ మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి, ఓం శాంతి, ఓం శాంతి, ఓం శాంతి, స్వర్గలోక ప్రాప్తిరస్తు, నేటి ఆధునిక సమాజంలో ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి బ్రతకడం చాలా కష్టంగా మారింది మరి హనుమంతరావు గారు వారి వయస్సు నేటికీ 85 సంవత్సరములు మంచి ఆరోగ్యంగా ఎలాంటి వ్యాధులు జబ్బులు లేకుండా హాయిగా సంపూర్ణ ఆయుష్షును అనుభవించి 85 సంవత్సరముల యువకుడిగా మరణించినందుకు మరొక్కసారి వారి ఆత్మ శాంతించాలని వేడుకుంటూ మీ కర్నాటి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

సివి రామన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

సివి రామన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్ణాటక మనోహర్ మహేశ్వరం పూర్తి పేరు చంద్రశేఖర వెంకట రామన్ జననము, 7 నవంబర్, 1888, రోజున జన్మించినాడు మరణము 21 నవంబర్ 1970 రోజున మరణించిన భారతదేశపు చెందిన భౌతిక శాస్త్రవేత్త రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టాడు 1930 డిసెంబర్ లో రామన్ కు నోబెల్ బహుమతి వచ్చింది. 1954లో భారత ప్రభుత్వం అతనిని భారతరత్న పురస్కారంతో సత్కరించింది అతని పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన రోజులు ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం గా మన భారత ప్రభుత్వం ప్రకటించింది జననము, 7 నవంబర్, 1888, రోజున జన్మస్థలము తిరుచిరాపల్లి మద్రాస్ రాష్ట్రం భారతదేశంలో మరణము 21 డిసెంబర్ 1970 వయసు 82 సంవత్సరములు మరణస్థలం బెంగళూరు కర్ణాటక భారతదేశం జాతీయత భారతీయుడు భౌతికశాస్త్రం వృత్తి సంస్థలు భారత ఆర్థిక విభాగం ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ చదువుకున్న సంస్థలు ప్రెసి డెన్సి కాలేజ్ డాక్టరోల్ విద్యార్థులు జీవన్ రామచంద్రన్ ప్రసిద్ధి రామన్ ఎఫెక్ట్ ముఖ్యమైన పురస్కారాలు నోబెల్ పురస్కారం భారతరత్న లెనిన్ శాంతి బహుమతి బాల్యం విద్యాభ్యాసం చంద్రశేఖర్ వెంకటరామన్, 7 నవంబర్ 1888 రోజున తిరుచిరాపల్లి సమీపంలోని ఐఎన్ పెటాయి అనే గ్రామంలో ఒక బ్రాహ్మణ కుటుంబంలో చంద్రశేఖర్ అయ్యర్ పార్వతి అమ్మల్ దంపతులకు జన్మించినాడు తాను ఎనిమిది మంది సహ సోదరులలో రెండవ వాడు తన తండ్రి స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేశాడు , 1882 లో తన తండ్రి విశాఖపట్నంలో ఏవి నరసింహారావు కళాశాలలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా ఉద్యోగంలో చేరినందుకు వారి కుటుంబం విశాఖపట్నంలో నివాసం ఉంది అతను విశాఖపట్నంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసినారు. సివి రామన్ చిన్నతనం నుంచి విజ్ఞాన శాస్త్రవేత్త విషయాల పట్ల అమితమైన ఆసక్తిని ప్రదర్శించేవాడు అతని తండ్రి భౌతిక శాస్త్ర అధ్యాపకుడవడం వలన అతనిని భౌతిక శాస్త్రం వైపు మరింత కుతూహలం పెంచుకునేలా చేసింది చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వ వేట మెట్రిక్యులేషన్ ఫిజిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించి పూర్తి చేశాడు 1907లో ఎమ్మెల్సీ ఫిజిక్స్ లో యూనివర్సిటీ పెద్దమ్మడిగా నిలిచినాడు తన 18వ ఏటనే కాంతికి సంబంధించిన ధర్మాలపై పరిశోధన వ్యాసం లండన్ నుంచి వెలువడే ఫిలాసఫికల్ మెగజైన్లో ప్రచురితమైంది అతనిలోని పరిశోధనాభివృద్ధిని పరిశీలించిన అధ్యాపకులు ప్రోత్సహించి ఇంగ్లాండ్ వెళ్లి పరిశోధన చేయమన్నారు కానీ ప్రభుత్వం నిర్వహించిన వైద్య పరీక్షలు ఒక వైద్యుడు అతను ఇంగ్లాండ్ వాతావరణం చేర్చావంతో అతని ఇంగ్లాండ్ ప్రయాణం విరమించుకున్నారు నన్ను అన్ఫిట్ అన్న ఆ డాక్టర్కు నేను ఎంతో రుణపడి ఉన్నాను అని తర్వాత రామన్ పేర్కొన్నాడు ఎంఏ చదివి ఫైనాన్స్ డిపార్ట్మెంటులో ఉద్యోగంలో చేరాడు 1907 లో ఉద్యోగరీత్యా కలకత్తాకు బదిలీ అయ్యాడు అక్కడ ఇండియన్ సైన్స్ అసోసియేషన్కు రోజు వెళ్లి పరిశోధనలు చేసుకునేవాడు రామన ఆసక్తిని గమనించిన కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆశుతోషముఖర్జీ బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ రాస్తూ రామన్ సైన్స్ పరిశోధనలను పూర్తికాలానికి వినియోగించుకుంటే బాగుంటుందని సూచించారు కానీ బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించలేదు ఉద్యోగానికి రాజీనామా చేసి పరిశోధనలు కొనసాగించాడు ఆ తరువాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ ఉత్తీర్ణుడై కలకత్తా ప్రభుత్వ ఆర్థిక శాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జర్నల్ రాజ్ చేరారు ఉద్యోగంలో చేరే ముందు లోకసుందరి అమ్మాయిలతో వివాహమైంది ఒకసారి కలకత్తాలో ప్రయాణం చేస్తున్నప్పుడు బహు బజార్ స్ట్రీట్ వద్ద ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ అనే బోర్డు చూసి పరుగు పరుగున వెళ్లాడు ఆ సమస్త గౌరవ కార్యదర్శి అమృతల సర్కార్లు కలిసి పరిశోధన చేయడానికి అనుమతిని పొందినాడు పరిశోధనలపై ఉన్న ఆసక్తి వల్ల తెల్లవారుజామున 5:30 కి ఐసిఎస్ కు వెళ్లేవాడు ఆ తర్వాత ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉద్యోగం తిరిగి సాయంకాలం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పరిశోధన ఆదివారాలు సెలవు దినాలు పరిశోధనలోనే గడిపించాడు అతని తల్లి పార్వతి అమ్మలకు సంగీతంలో మంచి అభిరుచి ఉండేది ఆమె వీళ్ళను అద్భుతంగా వైన్ ఛేది అందుకే రామన్ తోలి పరిశోధనలు మయోలిన్ వీణ మృదంగం వంటి సంగీత వాయిద్యాల గురించి సాగాయి విజ్ఞానం పరిశోధన కృష్ణ వలన తను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి కలకత్తా యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ గా చేరినాడు 1921లో లండన్ లో తన అధ్యయం చేసిన సంగీత పరికరాల శబ్ద రహస్యంపై ఉపన్యాసాలు ఇచ్చాడు అప్పుడు శోతుల్లోని ఒకరు ఇలాంటి అంశాలతో రాయల్ సొసైటీ సభ్యుడవు కావాలనుకుంటున్నావా అంటూ నవ్వులాటగా అన్నప్పుడు ఆయనలో పరిశోధనలపై మరింత ఆసక్తి పెరిగింది శబ్దశాస్త్రం నుంచి తన పరిశోధనలను కాంతి శాస్త్రం వైపు మార్చిండు తన తిరుగు ప్రయాణంలో ఓడలో ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం సముద్రం నీరు రెండింటిని నీళ్లు రంగు ఉండటం అతనిని ఆలోచింపజేసింది అప్పటిదాకా అనుకున్నట్లుగా సముద్రపు నీరు నీలిరంగుకు కారణం ఆకాశపు నీలిరంగు సముద్రం మీద ప్రతిఫలించడం కాదు సముద్రపు నీటి గుండా కాంతి ప్రవహించేటప్పుడు కాంతి పరిక్షేమనం చెందటమే కారణమని ఊహించుకున్నాడు కలకత్తా చేరగానే తన ఊహను నిరూపించడానికి ద్రవాలు వాయువులు పారదర్శకత ఘన పదార్థాలు కాంతి పరిక్షేమనం గురించి పరిశోధనలు చేశాడు అందుకు యువ శాస్త్రవేత్తలైన కె ఆర్ రామనాథన్ కె ఎస్ కృష్ణన్ అతనికి అండగా నిలిచినాడు 1927 డిసెంబర్లో ఒకరోజు సాయంత్రం టీఎస్ కృష్ణన్ రామన్ వద్దకు పరుగెత్తుకొని వచ్చి కాంపిటన్ భౌతిక శాస్త్రవేత్తకు నోబెల్ బహుమతి వచ్చిందని ఆనందంతో చెప్పగానే రామన్ ఎక్సలెంట్ న్యూస్ అని సంతోషపడ్డ క్యాంపుటన్ ఫలితం ఎక్స్ కిరణాల విషయంలో నిజమైనప్పుడు కాంతి విషయాలలో నిజం కావాలి కదా అనే ఆలోచనలో పడ్డాడు ఆ ఆలోచన ఎఫెక్ట్ కు దారి చేసింది తగినంత అధునాతనమైన పరికరాలు లేకపోయినా రామంతర ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంగా ఉన్నాడు అతను అనుకున్నట్టే 1958 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ అంటే పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసాదింపజేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది ఈ దృగ్విషయాన్ని 1928 మార్చి 16న బెంగళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులు



చూపించినాడు అందుకే బ్రిటిష్ ప్రభుత్వం 1928లో నైట్ హుడ్ బిరుదుతో సత్కరించింది ఈ రామన్ ఎఫెక్ట్ ఆ సామాన్యమైనదని అందులో 200 రూపాయలు కూడా విలువ చేయని పరికరాలతో దుర్గ విషయం నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ రాములు అభినందించినారు ఈయన పరిశోధన యొక్క విలువను గుర్తించి 1930లో నోబెల్ బహుమతి ప్రధానం చేసినారు ఆ మహనీయుని సేవలను భారత ప్రభుత్వం గుర్తించే 1954లో భారత రత్న అవార్డు బహుకరించింది సమయంలో సందేశాత్మక ఉపన్యాసమిస్తూ విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగశాలల పరికరాలతో వికసించదు నిరంతర పరిశోధన స్వతంత్రంగా ఆలోచించి ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మదించి వేస్తాయి అన్న మాటలు నేటికీ ఆలోచింపజేసేవి రామన్ నా జీవితంలో ఒక విఫల ప్రయోగం ఎందుకంటే నేను నా మాతృభూమిలో నిజమైన సైన్స్ నిర్మాణం చేయగలనని అనుకున్నాను అంటూ చివరి వరకు భారతదేశంలో సైన్స్ అభివృద్ధికై పాటుపడ్డ ఆ మహనీయుడు నైటీ సెవెంటీ నవంబర్ 20 రోజున భౌతికంగా కన్నుమూసిన ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించుకొని ఆయనను చిరంజీవిగా మన మధ్య నిరుపేద కొన్ని సంస్థలు ఆయన పేరుమీద టాలెంట్ టెస్టులు సైన్స్ కు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నారు విద్యార్థిని విద్యార్థుల్లో అతని స్ఫూర్తిని నింపుతూ సైన్స్ అంటే మాకు కలిగేలా చేస్తున్నాయి 28 ఫిబ్రవరి 28 రోజున అతను రామన్ ఎఫెక్ట్ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని భారతదేశంలో ఫిబ్రవరి 28 జాతీయ విజ్ఞాన దినోత్సవం గా నేషనల్ సైన్స్ కి జరుపుకుంటారు ఈరోజు సివి రామన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటి సూర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

రేవంత్ రెడ్డి ప్రసంగంలో సౌండ్ ఎక్కువ.. సొల్యూషన్ తక్కువ!

తిట్ల దండకంతో కాంగ్రెస్ పతనానికి పునాదులు..

ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం

సీఎం సభపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, తీవ్ర విమర్శలు



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్ 21 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు కాంగ్రెస్ పార్టీ పతనానికి సంకేతంగా మారుతోందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో సౌండ్ ఎక్కువ.. సొల్యూషన్ తక్కువగా ఉందని, ఫ్రస్ట్రేషన్లో ఏం మాట్లాడుతున్నారో ఆయనకే అర్థం కాని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. తుపాకీ రాముడి కంటే ఎక్కువగా, పిట్టల దొర కంటే తక్కువ కాకుండా ముఖ్యమంత్రి మాటలు ఉన్నాయని ఘాటుగా వ్యాఖ్యానించారు. సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన బహిరంగ సభపై సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి వస్తున్నారంటే ప్రజలు ఏదో ఒక వరం ప్రకటిస్తారని, నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తారని ఆశగా ఎదురుచూస్తారని అన్నారు. కానీ సిద్దిపేట సభలో 26 నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలను తరలించి, ప్రభుత్వ ఖర్చుతో పార్టీ ప్లీనరీ నిర్వహించినట్లుగా వ్యవహరించారని విమర్శించారు. సభ ఆద్యంతం ప్రజా సమస్యలు, అభివృద్ధి, నిధుల కేటాయింపుల ప్రస్తావన లేకుండా తిట్ల దండకంతోనే కొనసాగించి చివరకు తోకముడిచారని ఎద్దేవా చేశారు. తన చేతగానితనాన్ని, పాలనలోని వైఫల్యాలను మాజీ మంత్రి హరీష్ రావు ప్రజల ముందు ఎండగడుతున్నారనే కసి, రాజకీయ ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్థాయిలో ఫ్రస్ట్రేషన్కు గురవుతున్నారని విమర్శించారు. ఒకప్పుడు సోనియా గాంధీని బడిబిడ్డ, ఇటలీ బొమ్మ అంటూ విమర్శించిన నోటితోనే నేడు ఢిల్లీ పెద్దల ముందు అటెండర్ల కంటే హీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దల కాళ్ల దగ్గర తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పాలనను ప్రజలే కాదు.. సొంత పార్టీ ఎమ్మెల్యేలు సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాలనలో 20 శాతం కమిషన్లు నడుస్తున్నాయని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆరోపించగా, పాలన బాగోలేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నిస్తుంటే, వారికి సమాధానం చెప్పాల్సిన ముఖ్యమంత్రి వారినే పిచ్చికుక్కలని తిట్టే స్థాయికి దిగజారారని విమర్శించారు. రాజకీయంగా ఎన్ని దండయాత్రలు చేసినా, ఎన్ని రాజకీయ విన్యాసాలు ప్రదర్శించినా ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం వల్ల ప్రయోజనం లేదని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఘాటు వ్యాఖ్యలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మతిలేని మాటలు మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఆయన మాట్లాడుతున్న తీరు, ఉపయోగిస్తున్న భాష, చేస్తున్న వ్యాఖ్యల్లో పొంతన కనిపించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి తన ప్రసంగాల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే వైద్యులను సంప్రదించుకోవాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కేవలం కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్లను దూషించడానికే సిద్దిపేటలో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లుందని అన్నారు. సిద్దిపేట జిల్లాకు సంబంధించిన ఒక్క అభివృద్ధి కార్యక్రమం గురించి కూడా ముఖ్యమంత్రి మాట్లాడలేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ బహిరంగ సభలకు వస్తే చుట్టుపక్కల నియోజకవర్గాలకు అభివృద్ధి పనులు, నిధులు మంజూరు చేసేవారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి సభలు మాత్రం ప్రతిపక్ష నేతలను తిట్టడంతో ప్రారంభమై, తిట్లతోనే ముగుస్తున్నాయని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న భాష, వ్యవహరిస్తున్న తీరు రాష్ట్ర ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. గవర్నర్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకుని ముఖ్యమంత్రి భాషను మార్చాలని, లేదంటే ఆయనను మార్చే పరిస్థితి రావాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమకారుల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదని, ఉద్యమకారుల త్యాగాలను అవమానించేలా మాట్లాడటం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రికి హడావుడి తప్ప అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని, మూడేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచారని విమర్శించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ప్రజలు చీదరించుకుంటున్నారని, విమర్శలు చేసే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తిస్థాయిలో వ్యతిరేకత మొదలైందని, ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. మాజీ జణజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి విమర్శలు మాజీ జణజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డికి ముఖ్యమంత్రి వచ్చి చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా హడావుడి చేసి వెళ్లిపోయారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు ప్రతి వార్డుకు రూ.8 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి గెలిచిన కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి సభలో ఆ హామీల ప్రస్తావన కూడా తీసుకురాలేదని అన్నారు. కనీసం నిధుల కేటాయింపు గురించి కూడా ప్రకటన చేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన రోడ్డు పనులు సైతం ఇప్పటివరకు పూర్తికాలేదని, అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జణజ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మనోహర్ గౌడ్, వేణుగోపాలస్వామి, వాడే మల్లేశం, కసిని శ్రీకాంత్, నాయికోటి నవీన్, శ్రవణ్ రెడ్డి, జీవీ శ్రీనివాస్, నందకిషోర్, అంజాద్, అజీమ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంనగర్, ఎన్టీఆర్ నగర్ లో సిసి రోడ్లు నిర్మాణం రూపాయలు1, 25 కోట్లతో శంకుస్థాపన.

గత బి ఆర్ ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం నిర్లక్ష్యం....

మహాను న్యూస్ నవంబర్ 21 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.



గాజులరామారం సర్కిల్ రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్, ఎన్టీఆర్ నగర్ లాలో రూపాయలు1, 25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల, రెసిడెన్షియల్ పాఠశాల, ఆస్పత్రి వంటి కీలక అభివృద్ధి సంస్థలను తీసుకువచ్చానని అయితే బి ఆర్ ఎస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా అవి పక్క నియోజకవర్గానికి తరలిపోయాయని విమర్శించారు తన హయాంలోనూ సుమారు 40 వేల మందికి పెన్షన్లు మంజూరు చేయించినానని అనంతరము 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఒక పెన్షన్ కూడా మంజూరు చేయించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి 6, 6 వందల చేయూత పింఛన్లను అందించడంతోపాటు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. గాజులరామారం సర్వేనెంబర్ 307 లో ప్రభుత్వ భూములను టిఆర్ఎస్ నాయకులు విక్రయించి నిరుపేదలకు అమ్మి వారిని రోడ్డున పడేశారని ఆరోపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక స్థాయి ప్రస్తుత ఎమ్మెల్యేకు లేదని అన్నారు కేసీఆర్ బొమ్మను చేయించి విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసి ఎమ్మెల్యేగా గెలిచారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు పూల శ్రీనివాస్ గౌడ్ స్థానిక డివిజన్ అధ్యక్షుడు మధుసూదన్ కాంగ్రెస్ నాయకులు డిసిసి సెక్రెటరీ బుచ్చిరెడ్డి డిసిసి జనరల్ సెక్రెటరీ జిమ్మీ దేవేందర్, పున్నారెడ్డి రషీద్ ఐలయ్య సలీం బలరాం రఘు రజాక్ కాలనీవాసులు నాగభూషణం వెంకటేష్ నరసింహ సాయి ప్రవీణ్ శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి.....

మహాన్ న్యూస్,దుబ్బాక, నవంబర్ 21:



చేపల వేటకు వెళ్లిన వ్యక్తి కాలువలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన ఘటన దుబ్బాక పట్టణంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణానికి చెందిన పెంటమ్ కృష్ణ (40) చేపలు పట్టే వృత్తిని నిర్వహిస్తూ, భార్య ప్రియాంక, ముగ్గురు కుమార్తెలతో జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే పట్టణంలోని పెద్ద చెరువు కాలువ వద్దకు చేపల వేటకు వెళ్లాడు. కాలువ వద్ద ప్రమాదవశాత్తు జారి మృతి చెందాడు. చేపల వేటకు వెళ్లిన భర్త ఇంటికి తిరిగి రాకపోయేసరికి, భార్య కుటుంబ సభ్యులతో కలిసి పెద్దచెరువు వద్ద పరిశీలిస్తుండగా, సమీపంలోని కాలువలో కృష్ణ మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని, పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతియ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పత్రికా విలేకరు ఈనాడు శీనన్న కుమార్తె వివా వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్.

మహాను న్యూస్ నవంబర్ 21 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.

కుత్బుల్లాపూర్;--- పత్రికా విలేకరి ఈనాడు శీనన్న కుమార్తె నిహారిక, సురేష్ ల వివాహ మహోత్సవ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని వారికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు. వీరితోపాటు టిపిసిసి అధికార ప్రతినిధి సొంటి రెడ్డి పున్నారెడ్డి కూడా విలేకరి కుమార్తె అల్లుడికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

బీజేఎల్పి నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బీజేపీలో చేరిన

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది : 21-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. తెలంగాణ ఉద్యమకారుల స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల రాంచందర్ బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల రాంచందర్ గారు తన ముఖ్య అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పాకాల రాంచందర్ గారితో పాటు ఆకుల కిషన్, ప్రశాంత్, పాకాల మణికంఠ, సాయి సందీప్, అభినవ్, సిద్ధార్థ్, ఆనంద్ వర్ధన్, భాస్కర్, భరత్విన్, క్షితిజ్, వంశీ, సాయి, చేరారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ గారి నాయకత్వం, బీజేపీ సిద్ధాంతాలు, దేశ అభివృద్ధి కోసం పార్టీ చేస్తున్న కృషి పట్ల ఆకర్షితులై వీరంతా బీజేపీలో చేరారు. బీజేపీని జిల్లా లో మరియు రాష్ట్రం లో మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను



ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సంకల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, , కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యం రెడ్డి,రావుల రామ్‌నాథ్ , మాజీ కౌన్సిలర్ అకోజీ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం మరణాలు ప్రమాదం కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం!

మణిపూర్‌లోని చందేల్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఈ మరణాలు అనుకోకుండా జరిగిన ప్రమాదం కాదని, బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితమని ఆరోపించారు. విషపూరిత మద్యం కారణంగా పలువురు మరణించారన్న వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఇంకా నిద్రపోతోందా?

సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మణిపూర్‌లో గతంలో జరిగిన హింసాకాండ వందలాది కుటుంబాలను తీవ్రంగా దెబ్బతీసిందని, ఇప్పుడు కల్తీ మద్యం ఘటన మరిన్ని కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని విమర్శించారు. అయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం, పూర్తి సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు.

15 మంది మృతి.. 150 మందికిపైగా బాధితులు

చందేల్ జిల్లాలోని చక్పి కరోంగ్, పరిసర ప్రాంతాల్లో స్థానికంగా తయారు చేసిన మద్యం సేవించడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. మద్యంలో మెథనాల్ అనే విషపూరిత రసాయనం కలవడం వల్లే మరణాలు సంభవించి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. గత రెండు మూడు రోజులుగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో ఇప్పటివరకు కనీసం 15 మంది మరణించినట్లు సమాచారం. ఇంఫాల్‌లోని షిజా ఆస్పత్రిలో 150 మందికిపైగా బాధితులు చేరి చికిత్స పొందుతున్నారు. బిరేన్ ఆస్పత్రిలోనూ పలువురికి వైద్య సేవలు అందిస్తున్నారు. బాధితుల్లో ఎక్కువ మంది మధ్యవయస్కులు, యువకులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

పసుపు పంటలో సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్తల అవగాహన.



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేది : 21-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. దిలావర్‌పూర్ మండలం బంసపల్లి గ్రామంలోని రైతు రత్నాకర్ రెడ్డి పసుపు తోటను శనివారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నిర్మల్ సమన్వయకర్త రాహుల్ విశ్వకర్మ, అండర్ గ్రాడ్యుయేట్ అసిస్టెంట్ ఎస్. హరీష్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. పంటను పరిశీలించిన అనంతరం, పసుపులో ఆశించే ప్రధాన తెగుళ్లైన దుంప కుళ్లు, ఆకు మచ్చ తెగుళ్ల నివారణకు రైతులకు సమగ్ర సస్యరక్షణ చర్యలను వివరించారు.

100 రోజులైనా ముగియని పార్లమెంట్ సమావేశాలు!

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 100 రోజులు గడిచినా, ఇప్పటివరకు అధికారికంగా ప్రోరోగ్ కాకపోవడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. లోక్‌సభలో మూడింట రెండొంతుల మెజారిటీ సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. దేశం 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకునే వరకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను వాయిదా వేయాలని సూచించారు. అదే సమయంలో ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య ఆధారంగానే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

డీలిమిటేషన్‌ను వాయిదా వేయాలి

సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా జైరాం రమేశ్ స్పందించారు. వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 100 రోజులు పూర్తయినా, అధికారికంగా ముగియకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తారు. డీలిమిటేషన్ బిల్లులోని ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం ఏ రాజకీయ పార్టీతోనూ సమగ్రంగా చర్చించలేదని ఆరోపించారు. ఈ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీకి నాలుగు లేఖలు రాసినా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ, సామాజిక, సైనిక, విదేశాంగ సవాళ్లపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.

గతంలోనూ పునర్విభజన వాయిదా

నియోజకవర్గాల పునర్విభజనను గతంలోనూ వాయిదా వేసిన సందర్భాలున్నాయని జైరాం రమేశ్ గుర్తుచేశారు. 1976లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ డీలిమిటేషన్‌ను 25 ఏళ్లపాటు



వాయిదా వేశారని, 2001లో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి మరో 25 ఏళ్లపాటు వాయిదాను పొడిగించారని తెలిపారు. వారిద్దరూ వివేకవంతమైన నిర్ణయాలు తీసుకున్నారని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల పునర్విభజన వంటి కీలక అంశాలపై ప్రశాంత వాతావరణంలో చర్చలు జరగాలని, అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

మోదీ ప్రసంగంపై జైరాం రమేశ్ వ్యాఖ్యలు

నవంబర్ 19న ఫిక్కీ సమావేశంలో ప్రధాని మోదీ చేసిన ప్రసంగంపైనా జైరాం రమేశ్ స్పందించారు. దేశ ఆర్థిక పరిస్థితిపై ప్రధాని తీవ్ర ఆందోళనతో ఉన్నట్లు కనిపించారని వ్యాఖ్యానించారు. ఆర్థిక వ్యవస్థపై ఇంతటి ఆందోళన ఉన్నప్పుడు కీలకమైన డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చించేందుకు ప్రశాంతమైన వాతావరణం అవసరమని అభిప్రాయపడ్డారు.

ప్రోరోగ్ జాప్యంలో కొత్త రికార్డు

ఈ ఏడాది ఆగస్టు 13న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. అయితే ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడినప్పటికీ అధికారికంగా ప్రోరోగ్ చేయలేదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలు ఉన్నప్పటికీ ప్రస్తుత జాప్యం కొత్త రికార్డుగా నిలిచింది. గతంలో 2008లో 87 రోజులు, 1987లో 76 రోజులు, 1989లో 54 రోజులు, 2006, 2013లో 49 రోజులు, 1963లో 41 రోజుల పాటు సమావేశాలు ప్రోరోగ్ కాలేదు. తాజా పరిణామంతో ఈ రికార్డులన్నీ అధిగమించబడ్డాయి. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, డీలిమిటేషన్ అంశాల నేపథ్యంలో సమావేశాలను అధికారికంగా ముగించకపోవడంపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

పసుపు పంటలో సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్తల అవగాహన.



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ :21-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. దిలావర్‌పూర్ మండలం బంసపల్లి గ్రామంలోని రైతు రత్నాకర్ రెడ్డి పసుపు తోటను శనివారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నిర్మల్ సమన్వయకర్త రాహుల్ విశ్వకర్మ, అండర్ గ్రాడ్యుయేట్ అసిస్టెంట్ ఎస్. హరీష్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. పంటను పరిశీలించిన అనంతరం, పసుపులో ఆశించే ప్రధాన తెగుళ్లైన దుంప కుళ్లు, ఆకు మచ్చ తెగుళ్ల నివారణకు రైతులకు సమగ్ర సస్యరక్షణ చర్యలను వివరించారు.

భైంసా మార్కెట్లో ఊరట కలిగించిన పత్తి ధర...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ :21-11-2026. నిర్మల్ జిల్లా భైంసా వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పత్తి ధర రైతులకు కొంత ఊరటనిచ్చింది. సిసిఐ ధర క్వింటాలుకు రూ. 8, 667 ఉండగా, ప్రైవేటు మార్కెట్లో క్వింటాలు కు రూ.9,000 పలికింది. ప్రైవేటు ధర సిసిఐ కంటే రూ.333 అధికంగా ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. నాణ్యమైన పత్తికి మంచి ధర లభిస్తుందని వ్యాపారులు తెలిపారు. మార్కెట్కు పత్తి దిగుబడి పెరిగింది. రైతులు పత్తి ధర తెలుసుకొని తీసుకురావాలని అధికారులు సూచించారు.

భార్యను కత్తితో పొడిచి చంపిన భర్త...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ: 21. 11. 2026. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో దారుణం జరిగింది. తనను విడిచి తల్లి వద్ద ఉంటున్న భార్యను భర్త హత్య చేశాడు. భైంసా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ నగర్ కు చెందిన వర్ష అలియాస్ ఫాతిమాకు మహారాష్ట్ర హడోలికి చెందిన భీమ్ అలియాస్ ఫాతిమా షాహిద్ ను నాలుగు సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకుంది. కుటుంబ గొడవల కారణంగా భర్తకు విడాకులు ఇచ్చి తన తల్లి వద్ద ఉంటుంది. తనను విడాకులు ఇచ్చిందన్న కోపంతో శుక్రవారం బాసర రోడ్డులోని సేవాలాల్ సమీప ఫంక్షన్ హాల్ దగ్గర కాపు కాసిన భర్త కత్తితో పొడిచి పరారయ్యాడు. పోలీసులు నిందితున్ని పట్టుకోవడానికి గాలిస్తున్నారు.

మూడు విడతల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ...

(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి).21-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని 42 గ్రామ పంచాయతీలకు గాను 26 క్లస్టర్లను ఏర్పాటు చేసి మూడు దశలలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎం.పీ. ఓ భీమేష్ తెలిపారు. శనివారం కుబీర్, గోడా పూర్, సౌనా, పాంగ్రా, చొండి, బెల్గాం, బెల్గాం తండా, పల్సి, సిర్పెల్లి, రంజని, రామ్ నాయక్ తండా, కుప్టి, మాలేగాం,పార్డి(బి), చాత, పార్డి(కే), హల్దా, బ్రహ్మేశ్వర్ తండా గ్రామ పంచాయతీల ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.